బాలానగర్‌లో చలి వేంద్రం ఏర్పాటు

బాలానగర్ , మార్చి 18 : వేసవికాలంలో చలి వేంద్రాలు ప్రజల దాహార్తిని తీరుస్తాయని రేయిన్‌బోఎల్త్‌కేర్ ప్రోడక్ట్స్ ప్రతినిధి కేశవ్ అన్నారు. సోమవారం బాలానగర్ పారిశ్రామికవాడ చిత్తారమ్మనగర్ డబుల్ బెడ్ ఇండ్ల సముదాయం సమీపంలో రేయిన్‌బోఎల్త్‌కేర్ ప్రోడక్ట్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న సందర్భంగా బాటసారుల దాహార్తిని తగ్గించడం కోసం చలి వేంద్రాలు దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో శాకయ్య, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

సగరులకు అండగా ఉంటా

● ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్ , మార్చి 18 : సగర మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఉపాధి కల్పన పరమైన అవకాశాలతో వారికి అండగా ఉంటానని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. సమాజంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ వారు సైతం అన్ని రంగాలలో రాణించేందుకు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వివేకానందనగర్ డివిజన్ గుట్ట షిరిడి హిల్స్‌లో జగిద్గిరిగుట్ట సగర ఉప్పర మహిళ సంఘం, సగర ఉప్పర యువజన సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రజతోత్సవంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావుతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సగర మహిళలకు స్వయం ఉపాధి ఆర్థిక స్వావలంబన నిమిత్తం త్వరలో 50 కుట్టు మిషన్‌లను అందిస్తానని హామీ ఇచ్చారు. మహిళా సాధికారతకు కృషి చేస్తానని, సగరుల అభివృద్ధికి తన పూర్తి తోడ్పాటు ఉంటుందని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. తెలంగాణ తొలి సీఎం సగరులకు తెల్లాపూర్‌లో విలువైన స్థలాన్ని సైతం ఇచ్చినట్లు గుర్తుచేశారు. సంఘం అభివృద్ధితో పాటు సామాజిక కార్యక్రమాలలోను సగరులంతా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారావు, సగర ట్రస్ట్ బోర్డు చైర్మన్ మారుతీ సాగర్, సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, కొండయ్య సాగర్, శ్రీనివాస్, మహిళా సంఘం ప్రతినిధులు కుసుమసాగర్, శాంతిసాగర్, జ్యోతి సాగర్ , మురళీ, శేఖర్, సంపత్ , రాములు, హరికృష్ణ, ఉదయ , సురేశ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సగర సంఘం ప్రతినిధులతో కలిసి రజతోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ రోజాదేవి రంగారావు

స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

కుత్బుల్లాపూర్,మార్చి18: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి గోదావరిహోమ్స్ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో జరిగిన బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల సందర్శనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్‌గౌడ్, గుమ్మడి మధుసూదన్‌రాజు, నరేందర్‌రెడ్డి, సమ్మయ్యనేత, కాలె నాగేశ్, ఎల్లాగౌడ్, విజయహరీశ్, గణేశ్, మహిళా కార్యకర్తలతో పాటు ఆలయ కమిటీ నిర్వాహకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి దేవస్థానంలో..

కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లిలో ప్రమరాంభిక మల్లికార్జునస్వామి దేవస్థానంలో జరిగిన జాతర ఉత్సావాల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌తో పాటు చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ రత్లావత్ గంగయ్యనాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు డప్పు కిరణ్‌కుమార్, రవీందర్, శివకుమార్, చింతల లక్ష్మీదేవేందర్, కో-ఆప్షన్ సభ్యులు, పార్టీ శ్రేణులు, స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవం

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 18 : కూకట్‌పల్లి సంగీత్‌నగర్‌లోని శ్రీనల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సోమవారం నిర్వహించిన ఈ వేడుకలకు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామదేవత నల్లపోచమ్మ ఆశీస్సులతో కూకట్‌పల్లి ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు, సత్యంశ్రీరంగం, శేరి సతీశ్ రెడ్డి, తూము వేణు, సత్తయ్య, రమేశ్, గోవింద్, యాదగిరి, కృష్ణ, సురేశ్, సత్యనారాయణ, కృష్ణవేణి, పుష్పారెడ్డి, రమాదేవి, జ్యోతి, అనిత, రజిత, దిలీప్, భారతమ్మ, సంధ్య పాల్గొన్నారు.

నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 18 : విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది ఆరోగ్య రక్షణ కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని రంగారెడ్డి జోన్ సీజీఎం ఆనంద్ అన్నారు. సోమవారం కూకట్‌పల్లి, కొండాపూర్ డివిజన్ల విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది కోసం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని సీజీఎం ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముందస్తుగా రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం వలన సకాలంలో రోగాన్ని నిర్ధారించడం జరుగుతుందని తద్వారా వెంటనే ఆరోగ్య చికిత్స చేయించుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఉగ్యోగులు, సిబ్బంది ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి డీఈ చక్రవర్తి, కొండాపూర్ డీఈ గరత్మంత రాజు, విద్యుత్ కార్మికుల సంఘం నాయకుడు రామ్మోహన్ ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సీజీఎం ఆనంద్

ఆర్ట్ గ్యాలరీలో చిత్ర ప్రదర్శన

ప్రదర్శనలోని చిత్రాలను తిలకిస్తున్న అంజు పొద్దర్, తదితరులు

కొండాపూర్, మార్చి 18 : చిత్రకారిణి సంగీత వేసిన పలు చిత్రాలతో సోమవారం మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో సోలో పెయింటింగ్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ ప్రదర్శనకు రచయిత, ఆర్టిస్ట్ అంజు పొద్దర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ అధ్యక్షుడు ఎంవీ రమణారెడ్డిలతో కలిసి ప్రదర్శనలోని చిత్రాలను తిలకించారు. చిత్రాల వివరాలను చిత్రకారిణి సంగీతను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ ప్రదర్శనలోని చిత్రాలు అద్భుతంగా ఆకట్టుకున్నాయన్నారు. సంగీత వేసిన చిత్రా లు ఒక్కోటి ఒక్కో భావాలను వ్యక్తీకరించేలా ఉన్నాయన్నారు. ఈ ప్రదర్శన ఈ నెల 24 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

రెయిన్ హార్వెస్టింగ్ సిస్టం ఏర్పాటుపై సమావేశం

దుండిగల్,మార్చి18: వరదలను తగ్గించేందుకు పరీవాహక ప్రాంతాల నుంచి వర్షపు నీటిని ఒడిపట్టేందుకు పార్కులలో వినూత్నమైన రెయిన్ హార్వెస్టింగ్ సొల్యూషన్‌లను అమలు చేయడంపై సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామకృష్ణారావు,11వ డివిజన్ కార్పొరేటర్ వాకలపూడి రవికిరణ్,1వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి, ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ అధికారులతో కలిసి ది రెయిన్ వాటర్ ప్రాజెక్టు వ్యవస్థాపకురాలు కల్పన రమేశ్ సమావేశం నిర్వహించారు.

పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

జోనల్ కమిషనర్ అభిలాషకు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం

అల్లాపూర్,మార్చి18: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పెండింగ్ పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ సబీహాబేగం మంగళవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌ను కలిసి వినతి ప్రతం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ఆరంభం కావడంతో డివిజన్ పరిధిలోని మసీదుల్లో స్ట్రీట్ లైట్లను పునరుద్ధరించాలన్నారు.అలాగే పెండింగ్ లో ఉన్న రామారావునగర్ నాలా విస్తరణ పనులను త్వరిగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

వ్యక్తి ఆత్మహత్య

దుండిగల్,మార్చి18 : తాగుడుకు బానిసగా మారిన వ్యక్తి ఆత్మహత్యకు చేసుకున్న సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...కుత్బుల్లాపూర్ సర్కిల్,సుభాశ్‌నగర్ డివిజన్ పరిధి,సూరారం కాలనీలోని మొదటి ఓం జెండా సమీంపంలో గొల్ల మణెమ్మ,గొల్ల మల్లేశ్ (44) దంపతులు. ఈ క్రమంలో మణెమ్మ సోమవారం ఉదయం తమ కుమార్తె శ్రావణికి వైద్య పరీక్షల కోసం స్థానికంగా ఉన్న మల్లారెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లింది. తిరిగి వచ్చేసరికి భర్త మల్లేశ్ బెడ్‌రూమ్‌లో ఫ్యాన్ సీలింగ్ రాడ్‌కు తాడుతో ఉరి వేసుకుని వేలాడు తూ కనిపించాడు. తనభర్త మద్యానికి బానిసై ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది.ఈ మేరకు పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు

బాలానగర్ , మార్చి 18 : రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోవడం పై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం బాలానగర్‌లోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంలో అనేకమంది నిరుపేదలున్నారని తెలిపారు. రెడ్డి కార్పొరేషన్‌కు రూ. 500 కోట్లు నిధులు కేటాయించి నిరుపేద కు టుంబాలను ఆదుకోవాలని సూ చించారు. రెడ్డి కార్పొరేషన్‌కు ప్రత్యే క నిధి ఏర్పాటు చేయడం ద్వారా సామాజిక భద్రత లభించినట్లు అవుతుందన్నారు. రెడ్డి సామాజికవర్గం విద్యార్థులు విదేశాలలో ఉన్నత చదువుల కోసం రూ. 20 లక్షలు విదేశీ విద్యా పథకం ప్రకటించాలని కోరారు. కొన్ని సంవత్సరాలుగా కార్పొరేషన్ ఏర్పాటు కోసం జేఏసీగా ఏర్పడి కృషి చేసిన జేఏసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

దుండిగల్,మార్చి18: పేకాట శిబిరంపై బాచుపల్లి పోలీసులు దాడులు నిర్వహించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి,నిజాంపేట్ ప్రధాన రహదారి,విజ్ఞాన్‌స్కూల్ దారిలోని జేఎస్ఎన్ బిల్డింగ్ సెల్లార్‌లో కొంత కాలంగా పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు బాచుపల్లి పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది.దీంతో సోమవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో పోలీసులు శిబిరంపై దాడులు నిర్వహించగా పేకాట ఆడుతూ ఆరుగురు వ్యక్తులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుపడ్డారు. రూ.41 వేల నగదును,సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

మత్స్య సహకార సంఘం కార్యవర్గం ఎన్నిక

నూతనంగా ఎన్నికైన మత్స్య సహకార సంఘం సభ్యులు

మాదాపూర్, మార్చ్ 18: హఫీజ్‌పేట్‌లో ముదిరాజ్ మత్స్య సహకార సంఘానికి చెందిన కమిటీ ఎన్నికలను సోమవారం నిర్వహించారు. ఇందులో మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా బి. కృష్ణ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ పరమేశ్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా మహేశ్ ముదిరాజ్, డైరెక్టర్లుగా విక్రమ్, కృష్ణ, జనార్దన్, రాములు, శ్రీనివాస్, రవిలను ఎన్నుకున్నారు. చెరువుల పరిరక్షణ కోసం మత్స్య కార్మిక సంఘం సొసైటీ పనిచేస్తుందని మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కృష్ణ ముదిరాజ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని చెప్పారు. మత్స్య కార్మిల అభివృద్ధికి కృషి చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరేలా కృషి చేస్తానన్నారు. మత్స్య సహకార సంఘం ప్రతినిధులు ఉన్నారు.

కొంపల్లిలో పద్మజ సుజుకి షోరూం ప్రారంభం

జూబ్లీహిల్స్,మార్చి18: సుజుకి 2 వీలర్ అగ్రశ్రేణి డీలర్ పద్మజ సుజుకి కొంపల్లిలోని సుజుకి కస్టమర్ల కోసం అత్యాధునిక షోరూమ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిశోర్ తెలిపారు. సోమవారం నగరంలోని కొంపల్లిలో పద్మజ సుజుకి నూతన ఆథరైజ్డ్ డీలర్‌షిప్‌ను సుజుకి సేల్స్ అండ్ సేల్స్ ప్లానింగ్ డివిజన్ మేనేజర్ యువసటో, సుజుకి సేల్స్ జనరల్ మేనేజర్ వివేక్ జైన్, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్‌లతో కలిసి ప్రారంభించారు. కస్టమర్లకు అధునాతన సౌకర్యాలు కల్పిస్తూ 100 శాతం వారి ఆకాంక్షలను తీర్చడంలో.. రికార్డ్ సేల్స్ సాధించడంలో నంబర్ 1 గా నిలిచిందన్నారు. అతి తక్కువ డౌన్ పేమెంట్, అతి తక్కువ వడ్డీ రేట్లు, అత్యుత్తమ ఫైనాన్స్ స్కీమ్‌లను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వరుణ్ గ్రూప్ ఎండీ వరుణ్ దేవ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినోద్ కుమార్, పద్మజ సుజుకి జీఎం ప్రవీణ్ కుమార్, సిబ్బంది, కస్టమర్లు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

అక్రమంగా నిర్మించిన షెడ్డును కూల్చివేస్తున్న టౌన్‌ప్లానింగ్ సిబ్బంది

కుత్బుల్లాపూర్,మార్చి18: కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై వచ్చిన ఫిర్యాదులపై టౌన్‌ప్లానింగ్ అధికారులు స్పందించారు. జీడిమెట్ల డివిజన్ సీఎంఆర్ స్కూల్ సమీపంలో వెలిసిన అక్రమ షెడ్డు నిర్మాణంతో పాటు సుభాశ్‌నగర్ డివిజన్ ఎస్ఆర్‌నాయక్ నగర్‌లో మోడి బిల్డర్స్‌లో వెలిసిన అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈ సందర్భంగా టౌన్‌ప్లానింగ్ సెక్షన్ అధికారిణి ప్రభావతి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అనుమతులు లేకుండా వెలిసిన అక్రమ నిర్మాణాలను ఊపేక్షించేది లేదన్నారు. మరిన్ని ఫిర్యాదులు వచ్చాయని, వాటిపై త్వరలోనే నోటీసులు జారీ కూల్చివేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీలు

బాలానగర్‌లో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

బాలానగర్ , మార్చి 18 : పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన సందర్భంగా బాలానగర్ పోలీసులు సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. బాలానగర్ సీఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎస్సైలు, సిబ్బంది కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్లు, ద్విచక్ర వాహనాలు, ఇతర ట్రాన్స్‌ఫోర్ట్ వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సీఐ నవీన్‌కుమార్ వెల్లడించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతూ సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు పేర్కొన్నారు.

వైభవంగా మల్లన్న స్వామి ఆలయ వార్షికోత్సవం

బోనాల ఊరేగింపులో పాల్గొన్న శంభీపూర్‌కృష్ణ, తదితరులు

దుండిగల్,మార్చి18: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, శంభీపూర్‌లో సోమవారం శ్రీశ్రీశ్రీ మల్లన్న స్వామి వారి ఆలయం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన జాతర మహోత్సవంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత,కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జాతర మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ప్రతి వ్యక్తి దైనందిన కార్యకలాపాల ఒత్తిడిని దూరం చేసుకునేందుకు ఆలయాల సందర్శనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువ నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కాగా సాయంత్రం మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామి వారికి బోనాలు సమర్పించారు. అంతకు ముందు బోనాల ఊరేగింపు కన్నుల పండువగా జరిగింది.

విజేత సూపర్ మార్కెట్‌కు బిజినెస్ ఎక్స్‌లెన్స్ అవార్డు

జూబ్లీహిల్స్, మార్చి 18 : విజేత సూపర్ మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మురకొండ సందీప్ చౌదరికి జేఆర్ హెచ్ ఎంటీవీ-2023 బిజినెస్ ఎక్స్‌లెన్స్ అవార్డు దక్కింది. సోమవారం రాయదుర్గం జేఆర్‌సీ కన్వెన్షన్‌లో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ చౌదరి మాట్లాడుతూ మా తండ్రి జగన్మోహన్‌రావు అడుగుజాడల్లో నడుస్తూ 1999లో చందానగర్‌లో సూపర్‌మార్కెట్ రంగంలోకి అడుగుపెట్టి.. నేడు 109 బ్రాంచ్‌లతో విజేతగా నిలవడం వెనుక వినియోగదారులు, ఖాతాదారులు, డిస్ట్రిబ్యూటర్స్ కృషి ఉన్నదన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JANGAON

O.S.NO. 364 OF 2018

Between:
Butreddy Pratap Reddy
...Petitioner/Plaintiff
And
Butreddy Narsi Reddy & Others
...Respondents/Defendants

To
Smt. Donga Andaloo W/o Narsimha Reddy, R/o H.No. 7-1329-187, Saibaba Nagar, Near Shiva Temple Jeedimetla, Quthbullapur Mdl, Malkajgiri Dist.

NOTICE

Madam,

Please take notice that the Petitioner/Plaintiff has filed the above suit against you and (5) others for partition and seperate possession in respect of schedule property and the same is posted on 1-4-2024 for your appearance.

Hence you are directed to appear before the court on 1-4-2024 at 10.30 AM and answer your claim, failing which the matter will be decided in your absence.

"BY ORDER OF THE COURT"

Jangaon, Dt: 18-3-2024

Sd/- **C. SUDHIRANJAN** B.A.,LL.B
Advocate, H.No. 1-2-349/B, Geeta Nagar, Jangaon. Cell: 9849425165